## రిపబ్లిక్ ఆఫ్ కొరియా కు విస్తరింపబడిన టూరిస్ట్ వీసా-ఆన్-అరైవల్ స్కీమ్

ఏప్రిల్ 16, 2014

ఏప్రిల్ 15, 2014 నుంచి రిపబ్లిక్ ఆఫ్ కొరియా నాగరికులకు కూడా టూరిస్ట్ వీసా-ఆన్-అరైవల్ స్కీమ్ ను భారత ప్రభుత్వము అందచేస్తున్నది.

జనవరి 2014 లో సౌత్ కొరియా రాష్ట్రపతి మేడమ్ పార్క్ గెఉన్-హ్యే భారత్ అధికార పర్యటన సమయములో భారత ప్రధాన మంత్రి ఈ మేరకు ఆమెకు హామీ ఇవ్వడం గుర్తుండే వుంటుంది.

ఈ వీసా-ఆన్-అరైవల్ స్కీమ్, 30 రోజుల గరిష్ట వాలిడిటీ మరియు సింగల్ ఎంట్రీ సౌకర్యముతో, ఢిల్లీ, ముంబై, చెన్నై, కోలకతా, బెంగళూరు, హైదరాబాద్, తిరువనంతపురమ్ మరియు కొచ్చి విమానాశ్రయాల యందు యూఎస్ డాలర్ 60 లేక అంతకు సమానమైన భారతీయ రూపాయల ఫీజుతో అందచేయబడుతుంది.

సహజముగానే, సందర్శకులు ఒక వేళ వారు కావాలను కుంటె, భారత్ కు వారి ప్రయాణానికి ముందుగా, సియోల్ లోని భారత రాయబార కార్యాలయము నుండి కూడా ముందే వీసా తీసుకోవచ్చు.

డిప్లొమాటిక్/ఆఫీషియల్ పాసుపోర్టులకు ఈ సౌకర్యము వర్తించదు, వారి ప్రయాణము రెండు దేశాల మధ్య ఈ సంబంధమై వున్న అంగీకారాలకు అనుగుణముగా మాత్రమే జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 16, 2014